

# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

## శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం

04 నవంబర్ 2025 పేజీలు : 08


మాలేపాటి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి..

## 6న మంత్రి నారా లోకేష్ రాక



కావలి, మేజర్‌న్యూస్ :

దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ స్వర్గీయ మాలేపాటి సుబ్బనాయుడు, దగదర్తి మండల యువ నాయకుడు మాలిపాటి భానుచందర్ మృతి కావలి నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోనూ, రాష్ట్రంలోనూ సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అయితే మాలేపాటి సుబ్బానాయుడు గత వైసీపీ ప్రభుత్వం కావలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా పని చేశారు. ఇన్చార్జిగా పని చేయు సమయంలో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గంలో పూర్తిగా నిర్వీరమైంది. అయితే సరైన సమయంలో అధిష్టానం -మిగతా 2లో



జిల్లావ్యాప్తంగా ఉచిత
క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తాం

### ఉదయగిరి అంటే ఎంపీ వేమిరెడ్డికి

# ప్రత్యేక అభిమానం

- ఎంపి వేమిరెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ విపిఆర్ అమృతధార ఉదయగిరి నుంచే ప్రారంభించాం
- కంటి వెలుగు ప్రసాదించే విపిఆర్ నేత్ర కూడా ఉదయగిరి నుంచే ప్రారంభిస్తున్నాం
- పేద ప్రజలకు మంచి చేయాలన్నదే ఎంపి వేమిరెడ్డి తాపత్రయం
- విపిఆర్ విద్య, విపిఆర్ వైద్యం, విపిఆర్ వికాసం లాంటి పలు ప్రాజెక్టుల ద్వారా సమాజంలో వివిధ వర్గాలకు సేవలందిస్తున్నాం
- విపిఆర్ నేత్ర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

కంటి చూపు సమస్యలతో బాధపడే వారికి వెలుగు ప్రసాదించాలన్న పవిత్ర ఆశయంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విపిఆర్ నేత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విపిఆర్ నేత్ర ప్రారంభోత్సవం పురస్కరించుకొని వరికుంటపాడు మండలం రామాపురం చేరుకున్న వేమిరెడ్డి దంపతులను తెలుగుదేశం కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మండలవ్యాప్తంగా తరలి వచ్చిన వేలాది ప్రజలు ఘన స్వాగతం పలికారు. విపిఆర్ జిందాబాద్.. అనే అభిమానుల నినాదాల మధ్య విపిఆర్ నేత్ర ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆశీనులైన వేమిరెడ్డి దంపతులకు ఉదయగిరి నాయకులు, విపిఆర్ అభిమానులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభిమానం చాటుకున్నారు. -మిగతా 2లో

## తొలి రోజు 64 మందికి కంటి పరీక్షలు

ఎంతో ఉన్నత ఆశయంలో, గొప్ప సంకల్పంతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విపిఆర్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిలు ప్రారంభించిన విపిఆర్ నేత్రకు తొలిరోజు ప్రజల నుంచి భారీగా స్పందన వచ్చింది. ప్రారంభోత్సవం సందర్భంగా తొలిరోజు 64 మందికి విపిఆర్ నేత్ర బస్సులో కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 50 మందికి కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. విపిఆర్ నేత్ర బస్సును మంగళవారం నుంచి రామాపురం గ్రామంలోని సచివాలయం వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రామాపురం పంచాయతీ పరిధిలోని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. రామాపురం పంచాయతీ అనంతరం వరికుంటపాడు మండలంలోని మరో పంచాయతీలో బస్సును ఏర్పాటు చేయనున్నారు. కాబట్టి రామాపురం పంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



### అర్జీదారుల సంతృప్తే..

# ప్రధాన లక్ష్యం

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



వివరాలు 2లో

### మోక్షం కలిగే..

# మార్గం దొరికే !

నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరంలో ముఖ్య కూడలి ప్రాంతాలలో వర్షం వస్తే నడవాలంటే నరకంగా ఉన్న సమయంలో మంత్రి నారాయణ చొరవతో ఆ ప్రాంతవాసులకు ఇక విముక్తి లభించినట్లయింది. గత వారం కురిసిన భారీ వర్షాలకు సైతం లెక్క చేయకుండా తిరిగి చూసిన కమిషనర్ వైఓ నందన్.. ఆ నీరు పోయే మార్గాలకు తగిన ఏర్పాట్లు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకున్నారు.









### జిల్లా జైలు వద్ద..

వివరాలు 8లో

# వైసీపీ నేతలు హల్‌చల్

జోగి రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి, మాజీ మంత్రి కాకాణి



# కంటి చూపులేని కళ్ళకు వెలుగు రేఖ విపిఆర్ నేత్ర

- అఖండ ప్రజాశీసుల మధ్య వైభవంగా ప్రారంభమైన విపిఆర్ నేత్ర యాత్ర ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి
- ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశాంతమ్మ, కాకర్ల సురేష్
- ఉదయగిరి ప్రాంత ఆరాధ్య దైవం ప్రభాకర్‌రెడ్డి
- అరగంటలోనే కంటి అద్దాలు ఇచ్చేలా ఏర్పాట్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న పెద్దలు, మహిళలు మా కంటికి ఇన్నేళ్లకు వెలుగొచ్చిందని సంబరాలు





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** చూపు సన్నగిల్లిన బతుకుల్లో ఆశలు చిగురించిన వేళ.. కళ్ళున్నా చూడలేని జీవితాల్లో వెలుగులు నిండిన వేళ.. ప్రజాకాంక్షను మోస్తూ వారి ఆకాంక్షలు నెరవేరుస్తూ కదిలిచ్చిందో రథం. బడుగు జీవులకు నేనున్నానంటూ చూపించిందో పథం..పేదల పెన్నిధిగా, అభాగ్యులకు అండగా.. నిరంతర శ్రామికుడిగా.. సేవకు నిలువెత్తు రూపంగా నిలిచే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. తన అమృత హస్తాలతో ప్రారంభించిన విపిఆర్ నేత్ర యాత్ర ఎంతోమందికి చూపునిచ్చేందుకు, దారి చూపేందుకు సిద్ధమైంది. అఖండ ప్రజాశీసుల మధ్య రామాపురం గ్రామంలో వేడుకగా ప్రారంభమైంది. నీరింకిన కళ్ళకు కంటి వెలుగై.. బరువెక్కిన గుండెలకు ఆపద్బాంధవుడై.. ప్రజా సేవలో మేరు పర్వతమైన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్.. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లకు గ్రామస్తులు, నాయకులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన విపిఆర్ నేత్ర బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటిచూపు సరిగా లేని పలువురికి వైద్య సిబ్బంది కంటి పరీక్షలు చేసి అక్కడికక్కడే కంటి అద్దాలు అందజేశారు. వందలాదిమంది వృద్ధులు, మహిళలు, పెద్దవారు కంటి పరీక్షలు చేయించుకుని, ఇన్నాళ్లకు తమ చూపు స్పష్టంగా ఉందంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మురిసిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన ప్రసంగాన్ని అందించారు. తనను కలిసిన ఒక వృద్ధుడి అవస్థ నుంచి పుట్టిన కార్యక్రమమే విపిఆర్ నేత్ర అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలపై అవగాహన లేక ఎంతో మంది తమ చూపును నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. విపిఆర్ ఫౌండేషన్ తరపున ఇప్పటికే గ్రామస్థులకు తాగడానికి నీరు, దివ్యాంగులు ఆత్మ ధైర్యంతో బతికేందుకు ట్రై సైకిల్స్, పేద పిల్లలు చదువుకునేందుకు విపిఆర్ విద్య వంటివి ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రజలకు ఇంకా ఏదో చేయాలన్న తపన నుంచి విపిఆర్ నేత్ర కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. మానవ శరీరంలో కళ్ళు అతి ముఖ్యమైనవని, కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమేనన్నారు. అంతటి ముఖ్యమైన నేత్రాలతో ఈ అందమైన ప్రపంచాన్ని చూపించేందుకు విపిఆర్ నేత్ర తోడు ఉంటుందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలను తన సొంత బిడ్డలుగా చూసుకుంటున్నారని, ప్రతి నియోజకవర్గంలో 5 నుంచి 6 కోట్ల వరకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చి ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. అందులో భాగంగా తనకు ఎంతో ఇష్టమైన ఉదయగిరి ప్రాంతం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఉదయగిరి ప్రాంతమన్నా, ఇక్కడి ప్రజలన్నా తనకు ఎంతో అభిమానమని ఆయన చెప్పారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మద్దతు లేకపోతే ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ప్రారంభించలేమన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జడ్పి ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జడ్పీటీసీ నాగేంద్ర, చంద్రమధుసూదనరావు పాల్గొన్నారు.

# ఉదయగిరి అంటే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం

*(మొదటి పేజీ తరువాయి)*



ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. రామాపురం ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సేవ చేయాలన్న ఉన్నత ఆశయంతో 2015లో 'విపిఆర్ ఫౌండేషన్' ప్రారంభించామన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ విపిఆర్ అమృతధార ఫ్లోరైడ్ బాధిత ప్రజలున్న ఉదయగిరి నుంచే ప్రారంభించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 200కు పైగా వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశామన్నారు. నాడు 2016లో ఉదయగిరిలో 10 ఏళ్ళ క్రితం ప్రారంభమైన తొలి వాటర్ ప్లాంట్ నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తుందన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వరంలో విపిఆర్ విద్య, విపిఆర్ వైద్యం, విపిఆర్ వికాసం లాంటి పలు ప్రాజెక్టుల ద్వారా ద్వారా సమాజంలో వివిధ వర్గాలకు సేవలందిస్తున్నామన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తిరుపతిలోని స్విమ్స్‌కు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించే అత్యాధునిక వైద్య సదుపాయాలున్న బస్ అందచేసిందన్నారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వరంలో 10 వేల మంది మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తే అందులో దాదాపు వెయ్యి మందికి క్యాన్సర్ ప్రాధమిక దశలో ఉన్నట్టు నిర్ధారణ అయిందని, ముందుగానే గుర్తించబట్టి వారికి మెరుగైన చికిత్సలు అందించి క్యాన్సర్ నివారణ చర్యలు చేపట్టామన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఉదయగిరి ప్రాంత ప్రజానీకం అంటే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానమన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా గతంలో ఉదయగిరి నుంచి ప్రారంభించిన దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు అందచేసే కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ ఉచిత క్యాన్సర్ పరీక్షల ప్రాజెక్ట్‌ను కూడా ఉదయగిరి నుంచే ప్రారంభిస్తామన్నారు. 'విపిఆర్ నేత్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంపూ ర్ణ సహకారం అందిస్తున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ఆమె ధన్యవాదాలు తెలియజేశా రు. కంటి చూపు సమస్యను ప్రాధమిక దశలో గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే, భవిషత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవలసిందిగా ఆమె ప్రజలను కోరారు. 'విపిఆర్ నేత్ర' తమ తమ ప్రాంతాలకు వచ్చినప్పుడు స్థానిక నాయకులు, ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ప్రత్యేక చొరవ చూపించి 'విపిఆర్ నేత్ర' ఉచిత కంటి వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి. మాజీ జెడ్పి ఛైర్మెన్ చెంచల బాబు యాదవ్, నాయకులు చంద్ర మధుసూదనరావు పాల్గొన్నారు.

## 6న మంత్రి నారా లోకేష్ రాక

*(మొదటి పేజీ తరువాయి)*

తెలుసుకొని సమర్థవంతమైన నాయకుడిని కావలి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించడం, కావలి నియోజకవర్గానికి ఇన్చార్జిగా వచ్చిన సమయంలో అనేకులు కూడా వైసిపి ప్రభుత్వానికి భయపడి మరుగైపోయారు. అలాంటి సమయంలో తను రావడం ప్రజల్లో ఒక భరోసాన్ని కల్పించడం, తను కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి ఒక ఊపు తీసుకొచ్చిన నాయకుడుపై ఎన్నో కేసులు పెట్టారు. కేసుల్ని ధైర్యంగా ఎదుర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కానీ, కార్యకర్తలకు కానీ.. ఏ ఆపదలు వచ్చినప్పటికీ, ఏ అధికారితోనైనా ధైర్యంగా ఎదుర్కోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గంలో ఒక బలమైన నాయకత్వాన్ని ఆ నాయకత్వంలో కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పూర్తిగా బలపడింది. ఈ సమయంలో మళ్లీ సాధారణ ఎన్నికల రావడం వల్ల వేరొక అభ్యర్థిని తెలుగుదేశం పార్టీ నిలబెట్టడం, తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో గాలి వీచడంతో గెలవడం, ఆ తర్వాత కావలి నియోజకవర్గంలో జరిగిన పరిస్థితులు ప్రజలందరికీ తెలిసిందే. ఈ సమయంలో అధిష్టానం తెలుగుదేశం పార్టీ అధినేత ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తను మాలేపాటి సుబ్బానాయుడుకి మంచి స్థానాన్ని కల్పిస్తానని చెప్పిన మాట నిలబెట్టుకొని రాష్ట్ర ఆగ్రో చైర్మన్‌గా మాలేపాటిని నియమించడం, కావలి నియోజకవర్గం ప్రజల్లో తన అభిమానుల్లో ఎంతో సంతోషాన్ని కలిగించిన విషయం తెలిసిందే. అయితే కొద్ది కాలంలోనే కావలి నియోజకవర్గంలో జరిగిన అనేకమైన పరిణామాలు రీత్యా తను మనసును కలచివేసింది. తను అనారోగ్య రీతి ఇటీవల తను, అన్న కుమారుడు మాలేపాటి భాను చందర్ కూడా మృతి చెందారు. ఉత్తరక్రియల్లో కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే వెళ్లినప్పుడు అక్కడ కొంత ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఈ పరిస్థితుల్లో కావలి నియోజకవర్గాన్ని, జిల్లా తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న పరిస్థితులు క్షుణ్ణంగా అధిష్టానానికి చేరడం జరిగింది. కావలి నియోజకవర్గం దగదర్తి మండలానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒక రోజు కూడా బస చేయడం జరుగుతుందని అధిష్టానం నుంచి అందిన సమాచారం. కావలి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ రాక ఎటువంటి పరిస్థితులు దారి తీస్తాయో ఎదురు చూడాల్సిందే.

## అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యం



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అర్జీదారులు సంతృప్తిచెందేలా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయకుమార్, జడ్పీ సిఇవో మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పట్ల జాప్యం లేకుండా ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి మానవతాదృక్పథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ శాఖ పరిధిలో కూడా అర్జీలు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. ప్రతి రోజూ తమ లాగిన్‌లలో అర్జీలను స్టేటస్ పరిశీలించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ప్రతి అర్జీని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# బురద జల్లితే సహించేది లేదు : జడ్పీటీసీ గణపం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి స్వార్థ ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీలో చేరి వైఎస్ఆర్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదని స్థానిక జెడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చేసిన తప్పిదాలతో మండలంలో నేతల మధ్యలో వర్గాలను ప్రోత్సహించారని దాంతో వర్గాలుగా విడిపోయినప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున 8మంది ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించుకోవడం జరిగిందన్నారు. తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కొంతమంది ఎంపీటీసీలు తమ స్వార్థ రాజకీయం కోసం తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. అలా చేరిన వారు మధ్య ఎంపి ఎమ్మెల్యే వర్గాలు లేకపోతే ప్రస్తుతం ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ఎందుకు పెట్టారో ఎంపీటీసీలతో క్యాంపు రాజకీయాలు చేయాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందో ప్రస్తుతం



మేమంతా ఒక్కటే అన్న నేతలే సమాధానం చెప్పాలి. ఒక్క ఎంపీటీసీ కూడా తెలుగుదేశం పార్టీ సింబల్ పై గెలవలేదన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఆనాడు వర్గ విభేదాలు ప్రోత్సహించిన మాజీ ఎమ్మెల్యే తీరుతో ప్రస్తుతం మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలందరూ నాడు పార్టీలో జరిగిన పొరపాటులను మరలా జరక్కుండా ఉండేందుకు నేతలందరూ ఐక్యతగా ఉన్నామన్నారు. మండల సర్వసభ్య సమావేశాలు 18 నిర్వహిస్తే అందులో కేవలం ఎనిమిది సమావేశాలు మాత్రమే జరిగాయన్నారు మిగిలిన 10 సమావేశాలు జరగలేదన్న విషయాన్ని మేమంతా ఒక్కటే అన్న నేతలు గుర్తించుకోవాలన్నారు. మండల అభివృద్ధికి తాము ఎప్పుడు ముందుంటామని ప్రజలందరికీ తెలుసు అన్నారు. మీ మధ్య నెలకొన్న విభేదాలతో మండల అభివృద్ధి కుంటుపడ్డదన్నారు. సుమారు రెండు కోట్ల రూపాయలు నిధులు ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేసుకోలేని దుస్థితిలో పాలకవర్గం ఉందన్నారు. ఇప్పటికైనా అనైతిక రాజకీయాలు చేయకుండా హుందా రాజకీయాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ మల్రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి, సూరం వినోద్ రెడ్డి, గణపం రమేష్ రెడ్డి, అనిమిరెడ్డి బయ్యపురెడ్డి, విజయ్ కృష్ణారెడ్డి, వంశీ వీరారెడ్డి, ఓబుల్ రెడ్డి, లెక్కల సుధాకర్ రెడ్డి, కొండపల్లి రమేష్, చీమల హజాత్ రెడ్డి, రత్నం తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత ప్రాధాన్యత



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత ప్రాధాన్యతనిస్తూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్నారు. గతంలో పనిచేసిన తహసిల్దార్లకు భిన్నంగా సోమవారం నాడు నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను తన చాంబర్లో కాకుండా కార్యాలయంలోని హాల్‌కి మార్చారు. అక్కడ ఫిర్యాదుదారుల కోసం కుర్చీలు ఏర్పాటుచేసి ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ప్రజలను ఏ సమస్య మీద వచ్చారు అంటూ అడిగి తెలుసుకుంటూ వారి వారి సమస్యలను సావధానంగా విని పరిష్కారం చూపుతున్నారు. అలాగే మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులను పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రజలు ఎక్కువ సంఖ్యలో వినతి పత్రాలు ఇచ్చేందుకు తరలివచ్చినా, ఏలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా కార్యాలయంలోని హాల్లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండలం ప్రజా పరిషత్ పరిపాలనాధికారి వి. శైలేంద్ర కుమార్, మండల డిప్యూటీ తహసిల్దారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిరు పేదలు నివసించే గృహాలు నిర్మించండి : మిడతల రమేష్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అత్యంత దారిద్య్ర పేదరికాన్ని నిర్మూలన చేసామని కేరళ ప్రభుత్వం ప్రకటించింది. ఇల్లు లేని పేదలకు కేంద్ర నిధులతో ఇంటిలో నివాసం ఉండేలా నాణ్యమైన ఇల్లులు నిర్మించింది. మన రాష్ట్రంలో అదే కేంద్ర నిధులతో పేదలకు నివాసానికి పనికిరాని విధంగా గృహాలు నిర్మించారు. ఏడు వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టాయి. నెల్లూరు జిల్లాలో ఈ అసంపూర్ణ గృహాలకు ఫైనల్ బిల్లులు చెల్లించి పేదలను పేదలుగా ఉండేటట్లు చేశారు. నాణ్యమైన గృహాల కొరకు కొన్ని విభాగాలు అవినీతి అక్రమాలను ఎండి కార్యాలయం కు నివేదికలిచ్చిన గతంలో ఎండిగా ఉన్న శివప్రసాద్.. ఎండి కార్యాలయంలో అత్యంత కీలక ఎస్ఈ స్థాయి అధికారి జై రామాచారి కలిసి నివేదికలపై చర్యలు తీసుకోకుండా వ్యక్తిగతంగా లబ్ధికి ప్రయత్నించి లబ్ది పొందారు. నెల్లూరు జిల్లాలో ఆరు విచారణ టీంలు తమ నివేదికలు కార్పొరేట్ కార్యాలయంకు పంపారు. అవి ఎండి కార్యాలయంలో పెండింగ్లో ఉన్నాయి. హౌసింగ్ విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఈఈ, డీఈఈ, ఏఈల బృందం నెల్లూరు జిల్లా లేఅవుట్‌లో అవినీతి అక్రమాలపై నివేదికలు ఇచ్చారు. ఆప్కాస్ సంస్థలోలో కేంద్ర అధికారులు ఉన్నప్పటికీ ఈ సంస్థలోబృందంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు ఉండడంతో వారు సమర్పించిన నివేదికపై చర్యలు బయటికి రాలేదు. నెల్లూరు అర్బన్ లేఔట్‌లో 17-10-2022 డీఈ దయాకర్ పై కోటి 60లక్షలు అవినీతి జరిగిందని నివేదికను జయ రామాచారి తొక్కు పెట్టారు. మరోసారి నెల్లూరు జిల్లా లేఅవుట్లలో నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల చేత నాణ్యత పరీక్షలు చేయించారు. ఒక పర్యాయం సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల చేత నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ స్థాయిలలో బిల్లులు చేసిన తేడాను ప్రత్యేక యాప్ ద్వారా రికార్డు చేశారు. 700 పైగా గృహాలలో తేడాలు ఉన్నాయని నివేదికలు సమర్పించారు. ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ముఖ్యమంత్రి ఆదేశాలతో లే అవుట్ లలో పరిశీలించి అవినీతి అక్రమాలు నిర్ధారించి ఎండి కార్యాలయాలకు నివేదిక సమర్పించారు. రెండు నెలల క్రితం హౌసింగ్ ఏఈ, డీఈఈ,. ఈఈ, పీడీ లేఅవుట్ పరిశీలించి లోపాలను గుర్తించి ఎండి కార్యాలయానికి నివేదిక పంపారు. ఇప్పటికి ఆరు పర్యాయాలు విచారణ చేసి అవినీతి అక్రమాలపై సమర్పించిన నివేదికలను పక్కన పెట్టారు. ప్రస్తుతం బ్యూరో వెరిటాస్ సంస్థ బృందం చేత పరిశీలన చేస్తూ ఉన్నారు. ముఖ్యమైన అంశం. జిఎం స్వయంగా నెల్లూరు అర్బన్ లేఔట్లలోను.. తిరుపతి పరిధిలో చిందేపల్లి ఎం.కొత్తపల్లి లే అవుట్‌లలో జెఎన్ఆర్ కాంట్రాక్టర్ కోసం ఇన్‌చార్జ్ పీడీగా ఉన్న దయాకర్ అవినీతి అక్రమాలు చేశారని నివేదిక సమర్పించారు. ఆ నివేదికలో చిందేపల్లి ఎం కొత్తపల్లి లేఅవుట్ల భారీ కుంభకోణాన్ని బయటకు రానీయకుండా మాజీ ఎండి శివప్రసాద్. సిఈ ఉన్న జయ రామాచారిలు కలిసి పెద్ద కుంభకోణాలను దాచిపెట్టారు. ఎండి కార్యాలయంలో జయ రామాచారి ఉన్నంతవరకు పూర్వపు ఎండి శివప్రసాద్ ప్రభావంతో రాష్ట్రంలో అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోలేరు. లబ్దిదారులు కదు పేదలు నివాసయోగ్యమైన గృహాలు నిర్మించి అందించలేరు. హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు అంతా కలిసి కేంద్ర ప్రభుత్వ ఇచ్చిన నిధులలో 7వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారు. వీరి వలన రాష్ట్రంలో ప్రధాని మోడీ అంత్యోదయ లక్ష్యం నీరుగారిపోయింది. పేదలను పేదలు గానే ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మిగల్చడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నామ.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి




**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని సిద్ధవరం గ్రామం జాతీయ రహదారిపై కారు స్కూటర్‌ను ఢీకొన్న సంఘటనలో సిద్ధవరం గ్రామానికి చెందిన మాతంగి వెంకటేష్ (25) యువకుడు దుర్మరణం పాలైన సంఘటన సోమవారం జరిగింది. రాపూరు ఎస్ఐ ఎం.వెంకట రాజేష్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుండి శ్రీశైలం వెళుతున్న ఏపీ 39 యుయు1467 అనే కారు సిద్ధవరం గ్రామం 565 జాతీయ రహదారిపై బైక్ ను ఢీకొన్న సంఘటనలో అదే గ్రామానికి చెందిన మాతంగి వెంకటేష్ అనే యువకుడు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. బైక్ మీద ఉన్న పొదలకూరుకు చెందిన మరో యువకుడు మద్దూరు అంజన కుమార్‌కు గాయాలైనాయి. ప్రమాదానికి కారణమైన కారు యజమాని సూర్య కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్న రాపూరు ఎస్ఐ వెంకటరాజేష్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాతంగి వెంకటేష్ మృతదేహాన్ని రాపూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి పంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

## వెంకటాచలంలో హత్యాయత్నం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం గ్రామంలోని ఎస్టీ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి రాజకీయ వైరం కారణంగా దాడి జరిగింది. మహేష్, సురేష్, రమేష్, పుట్టయ్య, చరణ్, శ్రీనివాసులు అనే ఆరుగురు కలిసి బదనాపురి గోపాలయ్యపై కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన గోపాలయ్యను అపోలో ఆసుపత్రికి తరలించారు. వెంకటాచలం పోలీసులు హత్యా యత్నం, ఎస్సీ, ఎస్టీ చట్టం తదితర సెక్షన్లతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు ఆరుగురు పరారీలో ఉన్నట్లుగా పోలీసులు తెలియజేశారు.

## కోళ్ల వ్యర్థాల మాఫియాని అరికట్టేవారు లేరా ?

**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని పడుగుపాడు నేషనల్ హైవేపై చెన్నై వైపు నుండి కోవూరు వైపు వస్తున్న కోళ్ల వ్యర్థాల వాహనాన్ని అందిన సమాచారం మేరకు కోవూరు పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి అనంతరం మత్స్య శాఖ అధికారుల సమక్షంలో పెన్నానది వద్దకు తీసుకువెళ్లి పూడ్చిపెట్టారు. చేపల గుంటలో వేసేందుకు చికింగ్ షాపుల వద్ద చికెన్ సేకరించి వాటిని చికెన్ వేస్ట్ మాఫియా దొంగచాటుగా తరలిస్తున్నారు. మత్స్యశాఖ అధికారులు పోలీసులు సమన్వయంతో ఎంత కట్టడి చేసిన రాత్రి వేళల్లో కుళ్ళిన కోళ్ల వ్యర్థాలను తరలిస్తునే ఉన్నారు. ఎప్పటికప్పుడు ఆ వాహనాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేస్తున్న ఆగని కోళ్ల వ్యర్థాల మాఫియా ఎవరు ఎన్ని చెప్పిన మేము ఆపేది లేదంటూ కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్నారు.

## నారాయణ స్కూల్లో స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని నారాయణ స్కూల్, ఏసీ నగర్ బ్రాంచ్‌లో సోమవారం స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణ ఎడ్యుకేషనల్ గ్రూప్ జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు తమ అకాడమిక్ ప్రదర్శన, ప్రాజెక్టులు, సబ్జెక్ట్ అవగాహనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ముందు ఆత్మవిశ్వాసం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ వందన సమన్వయం చేశారు. టీచర్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ తగదు

## వైకాపా మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ తగదని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత అన్నారు. సోమవారం సాయంత్రం తాళ్లపూడి గ్రామంలో పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల ఉద్యమం కార్యక్రమాన్ని వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్వహించారు. ఎంపీపీ సుగుణ, సర్పంచులు దువ్వూరు హరికరెడ్డి, ప్రతాప్, ఆలపాక శ్రీనివాసులు, మస్తానమ్మ, జడ్పిటిసి సభ్యులు వెంకట సుబ్బయ్య, పార్టీ నాయకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి మాట్లాడుతూ.. వైద్యం పేదవారికి అందుబాటులో లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. పోరాటం ఆపేది లేదని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దువ్వూరు కోదండ రామిరెడ్డి,శీపారెడ్డి జానకి రామిరెడ్డి, నెల్లూరు ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# టెంకావారిపాలెం ఎర్ర చెరువుకు గండ్లు

## చోద్యం చూస్తున్న అధికారులు, పాలకులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం టెంకావారిపాలెం ఎర్ర చెరువుకు గండ్లు పడినా అధికారులు పాలకులు పట్టించుకోలేదని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో చెరువుకు 4చోట్ల గండ్లు పడ్డాయని, పొలాలు కోసుకుని పోయాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలాలు కోసుకుని పోయి సాగుకు పనికి రాకుండా పోయినా.. ఏ ఒక్క అధికారి కానీ, సాగునీటి సంఘం అధ్యక్షులు కానీ పట్టించుకోలేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నార్లు పోసుకునే సమయం ఆసన్నమైనా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు తక్షణ చర్యలు తీసుకోవాలని రైతన్నలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# సీఎం సహాయనిధి ద్వారా రూ.2,76,817 చెక్కు అందజేత



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** దేవమ్మచెరువు మాజీ సర్పంచ్ భూమయ్య గారి శ్రీనివాసులు ఇటీవల యాక్సిడెంట్ ప్రమాదంలో తీవ్ర అనారోగ్యంకు గురయ్యారు విషయం తెలుసుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సీఎం సహాయని ద్వారా 2,76,817 రూపాయలను మంజూరు చేయించారు. సోమవారం వింజమూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల తెలుగుదేశం నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు చింతల శీను సమక్షంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా చెక్కు ప్రదానం చేశారు. కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్క తెలుగుదేశం కుటుంబ సభ్యులకి ప్రభుత్వం సహాయం అందేలా కృషి చేస్తున్నామన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా 'ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ తోడుంటామని, ముఖ్యమంత్రి సహాయనిధి వంటి పథకాలు నిజంగా అవసరమున్న వారికి చేరేలా కృషి చేస్తున్నామని' తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం

**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండలం లోని కుమ్మరపల్లి గ్రామంలో పశుసంవర్ధకశాఖ డీడీ నాగమణి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. అన్ని గ్రామాలను సందర్శించి గొర్రెలు, మేకలకు టీకాలు సకాలంలో వేయించాలన్నారు. పశువులలో ఈతకు ఈతకు మధ్య కాలాన్ని తగ్గిస్తే రైతులకు ఏ విధంగా ఆర్థికంగా, లాభంగా ఉంటుందో వివరించారు. అనంతరం పదిహేడు వేల రూపాయల విలువ గల మందులను రైతులకు ఉచితంగా పంపిణీ చేసారు. పశువులకు వచ్చే గాలికుంట, గొంతువాపు వ్యాధులకు ముందుగానే వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ శ్రీనివాసులు, ఏడి గురి జయంతి, పశు వైద్యులు కృష్ణమోహన్, కృష్ణ ప్రసాద్, రాజేష్, జయప్రకాష్, పశు వైద్యాశాలల సిబ్బంది పాల్గొన్నారు.




# కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజవకర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు సోమవారం పట్టణంలోని బీసీ కాలనీలో వైసీపీ నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రస్తుత ఎకూటమి ప్రభుత్వం ఆ కళాశాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడం దారుణమని, వెంటనే ప్రైవేటీకరణను నిలిపి పేద, మధ్యతరగతి పిల్లలకు వైద్య విద్యను దగ్గర చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దస్తగిరిఆహ్మద్, ఎంఏ సలీం, షంషీర్, గోగుల రామయ్య. బికారిసాహెబ్, పెంచలయ్య, రాము. మున్నా తదితరులు పాల్గొన్నారు.

# సాగులో యజమాన్య పద్ధతులు పాటించాలి



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చేజర్ల రైతు సేవ కేంద్రంలో రైతులకు వరి పంటకు ఎరువుల యాజమాన్యం పద్ధతుల గురించి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ట్రైనింగ్ కేంద్రం నుంచి అగ్రికల్చర్ ఆఫీసర్ చక్రవర్తి వారు మాట్లాడుతూ.. రైతులు వరి పంటకు ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపేవారు సహజసిద్ధమైన ఎరువులు వాడాలి. సమగ్ర పోషక యాజమాన్యంలో నారుమడి దశ నుంచి ప్రధాన పొలం వరకు తగిన ఎరువుల యాజమాన్యం అనుసరించాలి. భూసార పరీక్ష చేయించుకుని, నేల స్వభావానికి అనుగుణంగా ఎరువులు వాడటం మంచిది. ఈ కార్యక్రమంలో మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ హిమ బిందు, గ్రామ సహాయ వ్యవసాయ అసిస్టెంట్ మేఘన, రైతులు పాల్గొన్నారు.

# ఎంకేఎస్ పాఠశాలలో కార్తీక దీపోత్సవం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం అక్కరాజు వారి కండ్రిక లోని ఎంకేఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు సోమవారం కార్తిక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఇస్కాన్ టెంపుల్ బృందం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సాధనాల మనోహర్ నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులకు కార్తీక మాసం యెక్క ప్రత్యేకత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# గృహోపకరణాలు దగ్ధం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం పంచాయతీ వీరారెడ్డిపల్లి గ్రామ, ఎస్సీ కాలనీలో గృహోపకరణాలు దగ్ధమైనట్లు సోమవారం పలువురు వాపోయారు. ఆదివారం రాత్రి నివాసాలకు ఒక్కసారిగా త్రీపేజ్ విద్యుత్ సరఫరా కావడంతో ఏసీలు, ఫ్రిజ్లు, ఫ్యాన్లు, టీవీలు తదితర వస్తువులు కాలి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో నివాసంలో రెండు నుంచి మూడు ఎలక్ట్రికల్ వస్తువులు కాలి పోయాయన్నారు. కూలినాలి చేసుకుని జీవనం సాగించే తమకు వాటికి మరమ్మత్తులు చేయించేందుకు ఆర్థిక ఇబ్బందులు తప్పని ఆవేదన వ్యక్తం చేశారు.

# కందమూరులో రైతులకు యూరియా పంపిణీ

## పంటవేసిన ప్రతి అన్నదాతకు యూరియా అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధి లోని కందమూరు గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కొంతమంది యూరియాపై వదంతులు సృష్టిస్తు న్నారు. ఆ వదంతులు నమ్మవద్దు. నెల్లూరు రూరల్‌లో రైతులకు పంటకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతి రైతుకు యూరియా అందించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం కంద మూరు గ్రామం నుండి ఉప్పుటూరు గ్రామ వరకు 2.65కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న ప్రధాన రహదారి పనులును పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్ అధికారులతో కలిసి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రధాన రహదారులకు దాదాపు 70కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్‌కుమార్, టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జ్ దాట్ల చక్రవర్తిన్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం మండల వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ జలదంకి సుధాకర్, కందమూరు గ్రామ సర్పంచ్ అరుణమ్మ, చెరుకూరు చిన్నపెంచల నాయుడు, ఉప్పుటూరు గ్రామ సర్పంచ్ అంబటి వెంకట సుబ్బారెడ్డి, కందమూరు గ్రామ ఉపసర్పంచ్ మధుసూదన్, గుండ్లపాలెం పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ రాపూరు పెంచలయ్య, శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కమిటీ మెంబర్ చెరుకూరు సింహాద్రి నాయుడు, టిడిపి నాయకులు చెరుకూరు పెద్ద పెంచల నాయుడు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దోచుకున్నారు.. దాచుకున్నారు.. ఆపై విమర్శలా ?

## వైసీపీ నాయకులపై అధికార పార్టీ ఆగ్రహం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గత ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు నాయకులు దోచుకుని దాచుకున్నారని ఆపై ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల పై విమర్శలు చేస్తున్నారని ఇది తగదు అంటూ మండల తెలుగుదేశం పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో పార్టీ జనరల్ సెక్రెటరీ మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశాన్ని నాయకులు నిర్వహించారు. పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వాంకిల శీనయ్య మాట్లాడారు. రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి హయాంలోనే ప్రాజెక్టుల్లో దోపిడీ జరిగిందని విమర్శించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, బీసీ నాయకుడు అయినటువంటి నీలం మల్లికార్జున యాదవ్‌పై వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ మాజీ అధ్యక్షుడు గండవరం సూరి విమర్శలు అర్థరహితమ న్నారు. స్థాయికి మించి మండల పార్టీ అధ్యక్షుడు పై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి హెచ్చరించారు. తదుపరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్ సురేఖ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుపై స్థాయి మరిచిపోయి విమర్శలు చేస్తే చీరేస్తామని ఆమె హెచ్చరించారు. తమ పార్టీ అధ్యక్షుడు నీలం ను విమర్శించే వ్యక్తివా నీవు అంటూ గండవరంపై ఏఎంసీ డైరెక్టర్ మండిపడ్డారు. ఈసారి మరోలా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అనంతరం తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నాయకులు రవి మాట్లాడారు. వైకాపా పరిపాలనలో అక్రమ కేసులు పెట్టించుకుని ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు లేక ఉపాధి కోసం వాహనాలు ఆపిడిఓ ఇచ్చామని ఆయన అన్నారు. వైకాపా నాయకులు విమర్శలు సరికాదు అంటూ అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు బోలి గర్ల శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు వావిల జనార్ధన్, ఏడుకొండలు, శీనయ్య, నాగార్జున, రాగాల శివకృష్ణ, శోభన్ బాబు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలువల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం గొల్ల కందుకూరు గ్రామంలో చెన్నచెరువు కింద ఉన్న రెండు పారుదల కాలువల ను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జెసి గారిని కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మండల నాయకులు బద్దిపూడి వెంకట సుబ్బయ్యలు మాట్లాడుతూ.. చెరువు కింద 2 పంట కాలవల ద్వారా సుమారు 100 మంది రైతులు 300 ఎకరాలలో వరి పంటను 2కార్లుపండించుకుని జీవిస్తుంటారని, అయితే గ్రామంలోని కొంతమంది పారుదల కాలవలను ఆక్రమించి కాలవలలో కూడా పైరు పెడుతుండడంతో క్రింది రైతులకు నీళ్లు సరిగాపార క పైర్లు పండించుకునే పరిస్థితులు లేకుండా పోయిందని, అలాగే కొంతమందికి వూటనీరు ఈ కాలువల ద్వారా పోకపోవడం వల్ల తమ పైర్లు పాచిపోతున్నాయని తెలిపారు. కాబట్టి కాలువలు ఆక్రమించిన వారిని వెంటనే తొలగించి నీటిపారుదల సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, గొల్ల కందుకూరు రైతులు ఇండ్ల శివయ్య,గుడి మస్తానయ్య, వీ.కాంతమ్మ, యు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగింపు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమి షనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యం లో రోడ్డు ఆక్రమణల తొలగింపులో భాగంగా స్థానిక కొత్తూరు బాబా నగర్ ప్రాంతంలోని ఆక్రమణలను సోమవారం తొలగించారు. స్థానిక ట్రంకు రోడ్డు ప్రాంతంలోని లక్కీ షాపింగ్ మాల్ రోడ్డును ఆక్రమించి చేప ట్టిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తొలగిం చారు. రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా తప్పనిసరిగా తొలగించి వేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు.

## విద్యార్థులకు పరిశ్రమల సహకారం ఉండాలి

### సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు రవీంద్రనాథ్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరిశ్రమల సహకారం ఉండాలని రాష్ట్ర సమగ్ర శిక్ష పథక సంచాలకులు రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ముత్తుకూరుకు వచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా ముత్తుకూరు మండల కేంద్రంలోని భవిత కేంద్రం (ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు) తనిఖీ చేశారు. సమగ్ర శిక్ష జిల్లా అధికారులు వెంకటసుబ్బయ్య, సుధీర్‌బాబు, విద్యాశాఖ అధికారులు మధుసూదన్, హేమ సుందర్, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు. భవిత కేంద్రంలో అన్ని విభాగాలు పరిశీలించి సూచనలు సలహాలు అంద జేశారు. ప్రభుత్వం ఈ కేంద్రాల ద్వారా మంచి విద్య అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలకు స్థల పరిశీలన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దాసరిపల్లి గ్రామంలో పంచాయతీ భవనం, షాదీమంజిల్ నిర్మాణానికి సోమవారం వీఆర్వో బిల్లుపాటి వెంకటేశ్వర్లు, విలేజ్ సర్వేయరు అంబటి మహేష్లు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి రూ.32 లక్షలతో పంచాయతీ భవనం, రూ.40 లక్షలతో షాదీమంజిల్ మంజూరయ్యారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో 167-బీజీ జాతీయ రహదారికి సమీపాన మ సీదు ఎదురుగా ఉన్న స్థలాన్ని పరిశీలించి గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సయ్యద్ జాఫర్ జమృతబేగం, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్ మాన్‌ను నియమించాలి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** విద్యుత్ శాఖలో కృష్ణా పాడు ఫీడర్ కింద లైన్మెన్ లేక రెండు సంవత్సరా లుగా ఇబ్బందులు పడు తున్నామని, లైన్‌మెన్‌ను నియమించాలని బోయ ల్పాడు, కృష్ణాపాడు, వేములపాడు, కోదండరామ పురం తదితర గ్రామాల రైతులు పల్లెకొండ మాధవరావు, మద్దూరి భాస్కర్‌రెడ్డి, గోగల చిన్న మాలకొండయ్య, ఏఈ సునీల్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. పొలాల్లో ఉన్న విద్యుత్తు లైను వలన ప్రతి పది రోజులకు మోటార్లకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతోందని విన్నవించారు. ప్రస్తుతం నారుమడులు పోసుకునే సమయం ఆసన్నమైందని విద్యుత్ సరఫరా లేక మోటార్లు తిరగటం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారుల స్పందించి లైన్‌మెన్‌ను నియమించాలని రైతులు వేడుకుంటున్నారు.

# కోటి సంతకాల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీ లను కట్టడం జరిగినది. అయితే అవి పూర్తికాకముందే రాష్ట్రంలో ఎన్నికలు సమీపించడం ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఈ మెడికల్ కాలేజీల్ని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం జరుగుతుందన్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఎట్టి పరిస్థితుల్లో కూడా మెడికల్ కాలేజీల్ని ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పకూడదని ఈ విషయంపై రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో కోటి సంతకాలతో ఉన్నత అధికారులకు పంపడం జరుగుతుందని, ఆ విధంగానే వారి ఆదేశాల మేరకు కావలి వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో రామచంద్రపురంలో కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ఈ కార్యక్రమాన్ని కి హాజరవ్వడంతో ప్రజలకు నూతన ఉత్సాహాన్ని కలిగించింది. ప్రతి మండలంలో ఉన్న మండల కన్వీనర్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఈ కార్యక్రమం సాగినది.

# చెరువులో మునిగిన యువకుడు మృతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు చెరువులో ఓ యువకుడు ఈతకుదిగి ఊపిరాడక మృతిచెందాడు. నలిశెట్టి మహేష్(27)అనే యువకుడు ఆదివారం సాయంత్రం తన దస్తులను, సెల్‌ఫోన్‌ను గట్టుపై ఉంచి ఈతకై చెరువులో దిగాడు. ఊపిరాడక కాపాడండి అంటూ కేకలు వేయసాగాడు. సమీపంలో ఉన్న అయ్యప్పస్వామి భక్తులు వచ్చి కాపడేందుకు విఫలయత్నం చేశారు. కానీ ప్రయోజనం లేకపోయింది. సమాచారం తెలుసుకున్న స్థానిక సీఐ జి.గంగాధర్, ఎస్ఐ షేక్ జిలానీలు చెరువువద్దకు చేరుకొని గజీతగాళ్ళను, జెసిబిని రప్పించి మృతదేహం కోసం గాలించినా ఫలితం లేకపోయింది. చీకటిపడడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. సోమవారం మళ్ళీ గాలించి మహేష్ మృతదేహాన్ని వెలికితీశారు. వారి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించసాగారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. మృతదేహాన్ని మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, గంధళ్ళ వేణు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుదేశం నాయకుడు కొప్పోలు చిన్నపురెడ్డి తదితరులు మృతదేహాన్ని సందర్శించి ఘననివాళులర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. సిఐ గంగాధర్, ఎస్ఐ జిలానీలు మహేష్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకై ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## పీజీఆర్ఎస్‌కు హాజరైన అధికారులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) రాపూరు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో భవానిల తోపాటు ఇతర శాఖల అధికారులు హాజరై ప్రజలు వారి వారి సమస్యల పరిష్కారం కోసం అందించిన అర్జీలను స్వీకరించారు.

## మండలంలో కోటి సంతకాల సేకరణ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో సోమవారం చేజర్ల మండలం ఆదురుపల్లిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు ప్రజా అభిప్రాయాన్ని జడ్పిటిసి పీర్ల పార్థసారథి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భారీగా యువతీ యువకులు గ్రామస్తుల పాల్గొని పై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రేషన్‌కార్డులు, ఫించన్ల కోసం ఎదురుచూపులు

- ప్రభుత్వం నుండి విడుదల కాని ఉత్తర్వులు
- నిబంధనలు సడలించిఅర్హులందరికీ న్యాయం కోరుతున్న జనాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నూతనంగా రేషన్‌కార్డులు, వివిద రకాల పెన్షన్లకు అర్హులైన వారు ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులకోసం ఎదురు చూస్తున్నారు. దరఖాస్తులు చేసుకోవాలంటూ సోషల్‌మీడియాలో అప్పుడప్పుడూ కన్పిస్తుందేకానీ ఇంకా ప్రభుత్వం తగిన ఉత్తర్వులివ్వలేదు. అర్హతల నియమావళిని కూడా విడుదల చేయలేదు. అయితే వివిద పెన్షన్లు, రేషన్ కార్డులు, సంక్షేమకార్యక్రమాల మంజూరులో అర్హులందరికీ న్యాయం చేయాలని, గతప్రభుత్వంలోఉన్న నిబంధనలను సడలించాలని వివిద వర్గాల ప్రజలు కోరుతున్నారు.గత ప్రభుత్వ నిర్ణయాలు అమలు చేస్తే ఇబ్బందికరమని కొందరు, కొన్ని నిర్ణయాలు అమలుచేయకుంటే ఇబ్బందికరమని మరికొందరు అభిప్రాయపడ్డారు. 20సంవత్సరాలకు క్రితం ప్రభుత్వం డిఫారం పట్టాగా రైతులకు ఇచ్చిఉంటే అలాంటివారికి ఫ్రీహోల్డ్ అంటూ వైసిపి ప్రభుత్వం పలువురు రైతులకు ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆ భూములను విక్రయించుకోవచ్చని, రిజిస్టర్ చేసుకోవచ్చని నిర్ణయించారు. దాదాపు ఏడాదిక్రితం ఈ పర్టిఫికేట్లు ఇవ్వడం తోపాటు ఆన్‌లైన్‌లో ఆయా పొలాలకు సంబంధించి గత ఏడాది ఫ్రీహోల్డ్ చేయబడిందని నమోదు చేశారు. కానీ తీరా చూస్తే ఈ నూతన ప్రభుత్వం ఫ్రోహోల్డ్ అంశాన్ని పెండింగ్‌లో ఉంచింది. దాంతో ఆ సర్టిఫికేట్లు పొందిన రైతులు తీవ్ర నిరాశకుగురై ఆవేదన చెందుతున్నారు. తమకు 20సంవత్సరాలకు ముందు ఇచ్చిన డిఫారం పట్టాలు శాశ్వతపట్టాలుగా మారనున్నాయని సంబరపడ్డ రైతులు దిగాలు చెందిన ఉన్నారు. ప్రభుత్వం ఈవిషయమై పరిశీలించిన కొత్తగా ఇవ్వకున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు ఇచ్చివారికి చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఫించన్లకు గత ప్రభుత్వ నియమాలు పాటించవద్దు

వివిద రకాల పెన్షన్ల కొనసాగింపు, మంజూరుకు గత వైసిపి ప్రభుత్వ నియమాలు అమలుచేయవద్దని, చాలామంది తీవ్రంగా నష్టపోతారని అనేకమంది పెన్షనర్లు, పెన్షన్‌కు అర్హులైనవారు కోరుతున్నారు. గత ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న రైస్‌కార్డుదారులందరూ అర్హులు కాగా విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్లుకన్నా అధికంగా ఉందని, ఇంటికొలతలు అధికంగా ఉన్నాయని, నాలుగుచక్రాల వాహనాలున్నాయని, కుటుంబసభ్యులు ఆదాయపన్నులు చెల్లిస్తున్నారంటూ అనేకమందిని అనర్హులుగా చేసి పెన్షన్‌లు రద్దుచేశారు. అర్హులు నూతనంగా దరఖాస్తులు చేసుకునే అవకాశం లేకుండా చేశారు. దాంతో అందరూ లబోదిబో అంటూ తీవ్ర ఆవేదనకు గురికాగా పెన్షన్లను రద్దుచేసి పలువురికి వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ తెలుగుదేశం నాయకులు గగ్గోలు పెట్టారు. కాగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం అదే నియమాలను అమలుచేయనుందని, అనర్హులంటూ పలువరి పెన్షన్లకు ముప్పురానుందని, కొత్తగా పెన్షన్ల మంజూరుకు గత నిర్ణయాలు, నియమాలు పాటించనున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గత నిర్ణయాలు అమలు ఉంటుందా లేదా, తాజా నిర్ణయాలా అనేది ప్రభుత్వం నుండి సచివాలయాకు ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదంటున్నారు. ఏదేమైనా అర్హులకు నియమావళి అంటూ రైస్‌కార్డుదారులకు నూతన పెన్షన్లు మంజూరుకాకున్నా, ప్రస్తుతం ఉన్న పెన్షన్లు రద్దయినా అనేకమంది నష్టపోయేపరిస్థితి, ఆందోళనకుగురయ్యే పరిస్థితి, అలజడి చెలరేగే పరిస్థితి ఉంటుందని, ప్రభుత్వం పునరాలాలోచించి గతంలో తెలుగుదేశం అమలుచేసిన నియమావళినే ప్రాతిపదికన తీసుకోవాలని, వైసిపి నియమాలు అమలుచేయరాదని, సాధారణ,మద్య తరగతి కుటుంబాలవారు కూడా విద్యుత్ 300యూనిట్లకన్నా అధికారంగా వినియోగించుకునే పరిస్థితి ఉంటుందని, బిడ్డలు చదువుకుంటూ కనీస అవసరాలను వాడుకూటుంటారని, అలాంటివారిని గమనించాలని, ఆంక్షలపేరుతో పెన్షన్లు రద్దుచేయారాదని అనేకమంది కోరుతున్నారు.

## టిడ్కోగృహాలు మంజూరైనవారికి పట్టాలివ్వాలి

గతంలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో నిర్మించిన టిడ్కోగృహాల నిర్మాణాలను పూర్తిచేసి లాటరీ విధానంలో లబ్దిదారులకు కేటాయించారు. గత వైసిపి ప్రభుత్వం వాటిని గురించి పట్టించుకొనకుండా ఎన్నికలు సమీపించే పరిస్థితిలో మళ్ళీ గృహాలను కేటాయించారు. అయితే ఆత్మకూరులో చూస్తుంటే 1050 గృహాలు కాగా ఇప్పటివరకు ఐదారువందలమంది అక్కడకు నివాసాలు మార్చుకున్నారు. గతంలో చెప్పిన విధంగా అక్కడ గుడి,చర్చి,మశీదు, పార్కు, స్కూలు, అంగన్‌వాడీ కేంద్రం తదితరాలను ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించారు. పార్కుకు సంబంధించి మెటీరియల్ కూడా అక్కడకు చేర్చారు. అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం వాటి గురించి ఆలోచించిన పాపానపోలేదు. కాగా కొన్ని గృహాలు ఖాళీలుండగా అర్హులు కొందరు దరఖాస్తు చేసుకున్నారు. విఆర్వో, కమీషనర్,ఆర్డీవోల అర్హులుగా ఆమోదించి ఫైనల్‌గా జాయింట్ కలెక్టర్‌కు ప్రాతిపాదించగా అక్కడ కూడా ఆమోదం పొంది గృహాలు మంజూరయ్యాయి. అయితే వారికి పట్టాలిచ్చే సమయానికి రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. పట్టాపుస్తకాలపై గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫోటోలున్నాయని అధికారులు నిలిపివేశారు.

ఈ ప్రభుత్వం ఆపాస్‌బుక్‌లను మార్చి లబ్దిదారులకు పట్టాలివ్వాలని కోరుతున్నారు. ఈవిషయమై ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

# దేపూరులో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం దేపూరులో శ్రీకోదండ రామస్వామి విగ్రహప్రతిష్టా ఉత్సవాలను అత్యంత ఘనంగా 3రోజులపాటు నిర్వహించారు. సోమవారం నూతనవిగ్రహాలను ఆలయంలో ప్రతిష్టించారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, ఆత్మకూరు సీఐ జి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామనడిబొడ్డున నూతనంగా నిర్మించిన శ్రీ సీతా, లక్ష్మణ, హనుమాన్ సమేత శ్రీకోదండరామస్వామి ఆలయాన్ని గ్రామస్థులు ప్రారంభించారు. ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్టి, కుంభాభిషేకం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈవేడుకల్లో తొలిరోజు అర్చకులు, విగ్రహప్రతిష్టాచార్యుల ఆధ్వర్యంలో సహస్రహోమ కార్యక్రమాలు, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. రెండవరోజు శ్రీసీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలతో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. మూడవరోజైన సోమవారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆలయనిర్వాహక కమిటీ సభ్యులైన శ్రీనివాసులునాయుడు, రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డిలు ఆలయ ప్రతిష్ట గురించి వివరించారు. కళ్యాణమహోత్సవం గురించి కూడా వివరించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈకార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయశాఖ సహకారంతో విగ్రహాల ప్రతిష్ట, కుంభాభిషేకం, కళ్యాణమహోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామస్థులందరూ ఈ పూజల్లో, కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఆత్మకూరు సిఐ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. 3రోజులపాటు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈవేడుకలకు దేపూరుతోపాటు పరిసర గ్రామాలవారు కూడా అధికంగా పాల్గొన్నారు.

# సామాజికస్పృహ కలిగిన ఉపాధ్యాయుడు రవీంద్ర

**▸ ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శం ▸ ఆయన కృషికి అందరి అభివందనం**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విధులపట్ల అత్యంత అంకిత భావం, చిత్తశుద్ధి, సామాజికస్పృహ కలిగిన ఆత్మకూరు మండలం వెన్నవాడల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్ర కుమార్ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషి అమోఘం, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆదర్శం అని ఆగ్రామస్థులు కొనియాడుతూ ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు. ప్రభుత్వం ఎన్ని ఉచితపథకాలను పాఠశాలల్లో విద్యార్థులకోసం అమలుచేస్తున్నా ఎక్కువమంది బిడ్డలను వారి తల్లిదండ్రులు ప్రవేటు పాఠశాలల్లో చేర్చుతున్న రోజులు కాగా రవీంద్రకుమార్ తన బోధనతోనే కాకుండా తన పట్టుదల, కృషితో ఆగ్రామంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్న సంకల్పంతో ప్రత్యేకంగా కృషిచేస్తున్నారు. తాను పనిచేసే ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ప్రయోజనాలను వివరిస్తూ ప్రవేటు పాఠశాలలకు ధీటుగా కరపత్రాలను స్వయంగా రూపొందించి ముద్రించి ఇంటింటా పంపిణి చేశారు. బడిఈడు చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. అక్కడి వసతులను వివరించారు. ఇప్పటికే ఆయన ఆ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన. నాణ్యమైన బోధనగావించి ఆ విద్యార్థులు ఒకానొక సందర్భంగా వెల్లడించిన పాఠ్యాంశాలు, సాధారణ అంశాలను వెల్లడించగా అక్కడికి వచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులు అవాక్కయ్యారు. విజ్ఞానంతోపాటు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక అంశాల్లోకూడా వారిని బాగా తర్ఫీదుచేశారు. ఇంతటి ప్రతిభావంతులుగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయుడు రవీంద్రకుమార్ కృషి అనితరసాధ్యమని కొనియాడారు. విద్యార్థులను ఆవిధంగా తీర్చిదిద్దుతున్న విషయం గ్రామస్థులకు తెలుసు, అయినా తనవంతుగా బిడ్డలను తమ పాఠశాలలోనే చేర్చాలని, ప్రవేటువైపు చూడరాదన్న సంకల్పంతో కరపత్రాలతో, ప్రయోజనాంశాలతో తల్లిదండ్రులను ఒప్పించి బిడ్డలను ఇదే పాఠశాలలో చేర్పించేందుకు ఆయన పట్టుదలగా కృషిచేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషి ఎందరెందరికో స్ఫూర్తిగా నిలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా బోధన, మధ్యాహ్నభోజనం, దుస్తులు, స్కూల్ బ్యాగులు లబిస్తాయని, హ్యాండ్‌రైటింగ్, స్పోకెన్‌ఇంగ్లీష్, నవోదయకోచింగ్ తదితరాల్లో కూడా శిక్షన ఇచ్చి బిడ్డలను తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు చెబుతుండగా వారంతా ఆకర్షితులవుతున్నారు. ప్రవేటు స్కూళ్ళకు ధీటుగా రవీంద్రకుమార్ చేస్తున్న కృషి, ఆయన చేస్తున్నది ప్రభుత్వ విద్యావిప్లవంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితి సర్వత్రా కొనసాగితే ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతాయని కూడా వ్యాఖ్యానిస్తున్నారు.

# వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల వైసీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతో ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలి, రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ నిర్మాణాలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టారని ప్రతి ఒక్క జిల్లాలో ఒక మెడికల్ కాలేజీలతోపాటు ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కూడా ఉండాలని ఉద్దేశంతో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రారంభించారని కానీ నేటి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తామని అనడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రవేట్ కాలేజీల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయకుండా ఉంటే ఎంతోమంది విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చోటు ఉచితంగా చదువుకునే అవకాశం ఏర్పడుతుందని ప్రైవేటు మెడికల్ కళాశాలలో అధిక మొత్తంలో ఫీజులు ఉండి నిరుపేద విద్యార్థులు మెడికల్ కాలేజీలలో చదువుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కావలి నియోజకవర్గం లోని ప్రతి మండలంలో వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణపై ప్రజలకు అవగాహన కలిగించి సంతకాలు సేకరించి గవర్నర్ కు సమర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మద్దిబోయిన కీర్తన, ఎంపీటీసీ ఏకే సుందర్ రాజ్, మేకల శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ సులోచనమ్మ, ఎంపీటీసీ మద్దిబోయిన పద్మ, అంకులయ్య, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్మశానానికి స్థలం కేటాయించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం అప్పారావుపాళెంలో దళితులకు శ్మశానవాటికకోసం స్థలం కేటాయించాలని కోరారు. సోమవారం ఆత్మకూరు రూరల్ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో ఆగ్రామ దళితులు స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావనికి ఒక వినతిపత్రం అందజేసి తమ ఇబ్బందిని గురించి వివరించారు. శ్మశానం లేకుండా తమతోపాటు రానున్న తరాలవారు కూడా తీవ్రంగా ఇబ్బందిపడే పరిస్తితి ఉందన్నారు. ఎవరైనా మృతిచెందాక దహనసంస్కారాలు హిందూసాంప్రదాయం ప్రకారం పవిత్రంగా జరుగుతాయని, అలాంటిది అంతిమ సంస్కారాలకు చోటు లేకపోవడం అత్యంత బాధాకరంగా ఉందని వారు వివరించారు. తుఫాన్ సమయంలో మరణించినవారి మృతదేహాలను పెన్నానదిలో పారవేయడం అత్యంత బాధారకరమన్నారు. వెంటనే పరిశీలించి అప్పారావుపాళెంలో దళితులకు శ్మశానవాటిక ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ బాధ్యులు గంటా లక్ష్మిపతి, పెంచలయ్య, రైతుసంఘ కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, అప్పారావుపాళెం దళితులు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ తెగల వారి కోసం ఆధార్ క్యాంప్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** షెడ్యూలు తెగలవారికి ఆధార్ అప్డేట్ ఎవరికి లేకుండా ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సోమవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీ కాలనీలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రంలో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కే.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు మండలంలో షెడ్యూల్ తెగలవారు ఆధార్ కార్డు లేకుండా లేదా లోపాలతో ఉండకుండా సక్రమంగా ఆధార్ కార్డును ఉంచుకునేలా చేయడానికి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాలనీవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో కె.రామారావు ఐసిడిఎస్ సూపర్వైజర్ తేజస్విని పంచాయతీ సిబ్బంది కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## హైస్కూల్లో మండల స్థాయి కాంపిటీషన్ పోటీలు




**కావలి, మేజర్‌న్యూస్ :** నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సోమవారం కావలి పట్టణంలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్‌లో మండల స్థాయిలో కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఈఓ హరిప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో జరుగు కాంపిటీషన్ పోటీలకు సోమవారం జడ్పీ బాయ్స్ హైస్కూల్లో మండల స్థాయి కాంపిటీషన్ పోటీలు నిర్వహించిన జరిగిందని, వ్యాసరచన, క్విజ్, స్పీచ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. అందులో మొదటి రెండవ మూడవ విజేతలకు బహుమతులు అందజేశారు. మండల స్థాయిలో విజేతలైన వారికి నియోజకవర్గ స్థాయిలో జరిగే కాంపిటీషన్ పోటీలకు పంపడం జరుగుతుందని వారు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 78 అర్జీలు : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ వైఓ నందన్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో మురుగునీరు రోడ్లపై చేరకుండా డ్రైన్ కాలువల నిర్మాణం, మరమ్మత్తు పనులను అన్ని డివిజన్లలో చేపడుతున్నామని తెలిపారు. ఖాళీ స్థలాల యజమానులు వారి స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా సంబంధిత వార్డు సచివాలయ కార్యదర్శులు తెలియజేసి, స్థానికులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైను కాలువలను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న విజ్ఞప్తులను నిర్దేశించిన సమయంలోపు శాశ్వత పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 4, ఆప్కాస్



4, ఇంజనీరింగ్ 14, హెచ్ సెక్షన్ 2, హౌసింగ్ సెక్షన్ 26, పబ్లిక్ హెల్త్ 8, రెవెన్యూ 7, టౌన్ ప్లానింగ్ 8, పెన్షన్ 5, మొత్తం 78 వినతులను కమిషనర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాథరావు, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైపాడు బీచ్ మృతులకు నివాళి : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** మైపాడు బీచ్‌లో ఆదివారం గల్లంతయ్యి మృతి చెందిన 42వ డివిజన్‌కు చెందిన సమీద్, హుమాయూన్ పార్థివ దేహాలను 42వ డివిజన్ కార్పొరేటర్ షేక్ కరీముల్లా వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు హంజా హుసేని జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ సిద్దిక్ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయకృష్ణారెడ్డిలతో కలిసి సోమవారం నెల్లూరు వైఎస్ఆర్సిపి సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులఅర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులతో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ సెక్రెటరీ పెర్నాటి కోటేశ్వర రెడ్డి, మైనారిటీ సీనియర్ నాయకులు అలీమ్, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రీత్ రెడ్డి, వైసీపీ జిల్లా యాక్టివిటీ కార్యదర్శి జహీద్, నగర యువజన విభాగం అధ్యక్షులు యస్థాని, అంగన్వాడీ విభాగం నగర్ అధ్యక్షురాలు రమీజా, మైనార్టీ నేత సందాని తదితరులు పాల్గొన్నారు.

# కడప దర్గా గంధమహోత్సవానికి పర్వతరెడ్డికి ఆహ్వానం

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ వైసీపీ సిటీ కార్యాలయంలో కడప అమీర్ పీర్ దర్గా గంధ మహోత్సవానికి విచ్చేయాల్సిందిగా.. దర్గా పీఠాధిపతి వారి శిష్య బృందం.. 42వ డివిజన్ కార్పొరేటర్ షేక్ కరీముల్లా కలిసి.. వైస్సార్సీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన కడప దర్గా గంధ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా యాక్టివిటీ సెక్రటరీ జహిద్, మైనారిటీ నేతలు పాల్గొన్నారు.




# జిల్లా జైలు వద్ద.. వైయస్సార్సీపీ నేతలు హల్ చల్

## మాజీ మంత్రి జోగి రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి, మాజీ మంత్రి కాకాణి



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి జోగి రమేష్ అక్రమ అరెస్టును నిరసిస్తూ.. వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు వైసీపీ నేతలతో కలిసి జిల్లా జైలు వద్దకు చేరుకున్న సోమవారం రాత్రి చేరుకొని పరమర్శించారు. మాజీ మంత్రి జోగి రమేష్‌ని అరెస్టు చేసి.. నెల్లూరు సెంట్రల్ జైలుకు తీసుకొస్తున్నారన్న సమాచారంతో నెల్లూరు చెముడుగుంటలోని సెంట్రల్ జైల్ వద్దకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వందలాది మంది నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జైలు ఆవరణలో జోగి రమేష్‌ను కలుసుకొని.. ధైర్యంగా ఉండాలని సూచించారు. అక్రమ కేసు నుంచి త్వరలోనే మాజీ మంత్రి జోగి రమేష్ నిర్దోషిగా బయటపడతారని ఆయనకు పార్టీ కేడర్ అంతా అండగా ఉంటుందని తెలియజేశారు. మాజీ మంత్రి జోగి రమేష్ ముమ్మాటికి ఇది అక్రమ అరెస్టేనని వైసీపీ నేతలు ఖండించారు. కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే.. వైసీపీ నేతలను ఈ విధంగా అక్రమ అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి.. ప్రజలు అత్యంత దుర్మార్గపు పాలనను చూస్తూ.. అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఇలాంటి దుర్మార్గపు పాలనను ప్రజలు ఎన్నడు చూడలేదన్నారు. సంబంధం లేని కేసులు పెట్టి.. వైసీపీ నేతలను కూటమి ప్రభుత్వ పెద్దలు అక్రమ అరెస్టులు సాగించడం దుర్మార్గమన్నారు. అందులో భాగంగా ఈరోజు జోగి రమేష్‌ని సంబంధం లేని కేసులో అక్రమ అరెస్టు చేశారని మండిపడ్డారు. నెల్లూరు జైలు వద్దకు తీసుకువచ్చిన జోగి రమేష్‌ను జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కలవడం జరిగిందని ఆయన ఎంతో ధైర్యంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శివాలయాలు కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా శివనామస్మరణతో మార్మోగాయి. పట్టణంలోని పార్వతీ పరమేశ్వర ఆలయంతోపాటు మండలంలోని గండి పాళెం, అప్పసముద్రం, గుడి నరవ, లింగాలదొనక్షేత్రం, యర్రబల్లిగడ్డ, ఆర్లపడియ గ్రామాల్లోని శివాలయాలకు భక్తులు భారీసంఖ్యలో చేరుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టి నియమనిష్టలతో కార్తీకదీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఆయా ఆలయాల్లో అర్చకులు స్వామివారికి అభిషేకాలు, విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తుల సౌకర్యార్థం పలు ఆలయాల్లో నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# 22వ డివిజన్‌లో రచ్చబండ కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 22వ డివిజన్ జనశక్తి నగర్, నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రజా ఉద్యమంతో సంతకాల సేకరణ కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి దంపతులతో కాకర్ల ఆత్మీయ కలయిక



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డికు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆత్మీయతతో స్వాగతం పలికి ఆహ్వానించారు. సోమవారం వరికుంటపాడు మండలంలో విపిఆర్ నేత్ర కార్యక్రమం ప్రారంభోత్సవంకు విచ్చేస్తున్న వేమిరెడ్డి దంపతులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోమవారం తన పార్టీ కార్యాలయం వద్దకు ఆహ్వానించి పుష్పం అందజేసి సేలవతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు మండలాల తెలుగుదేశం పార్టీ నేతలు వేమిరెడ్డి దంపతులకు స్వాగతం పలికారు.

# భారత మహిళా జట్టుకు శుభాకాంక్షలు : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఎన్నో ఏళ్ల నిరీక్షణ, కలనుసాకారం చేసిన భారత మహిళా జట్టు నేడు ప్రపంచకప్ సొంతం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. వన్డే ప్రపంచ మహిళా క్రికెట్ కప్‌లో భారత్ మహిళా జట్టు ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించి వరల్డ్ కప్ గెలుచుకోవడతో భారత మహిళా క్రికెట్ జట్టుకు ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కమిషనర్‌ను అభినందించిన పలువురు అధికారులు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఇటీవల రాష్ట్రానికి పెను విపత్తుగా మారిన మొంథా తుఫాను సహాయక చర్యల్లో అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించినందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్‌ను కార్యాలయ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. తుఫాను సమయంలో నెల్లూరు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది సమన్వయంతో విశేషంగా కృషి చేశారని కొనియాడారు. వరద ముంపు ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని ప్రాణ, ఆస్తి నష్టం చేకూరకుండా నిరంతరం పర్యవేక్షించడంలో ప్రతి ఒక్క ఉద్యోగి పాత్ర అత్యంత అభినందనీయమని కమిషనర్ కొనియాడారు. తుఫాను సమయంలో ప్రజా జీవనానికి ఆటంకం



కలగకుండా నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా చేపట్టిన చర్యలకు గాను 'సైక్లోన్ మొంథా ఫైటర్' అవార్డును ముఖ్యమంత్రి ద్వారా అందుకోవడం గర్వంగా ఉందని కమిషనర్ వెల్లడించారు. కమిషనర్‌ను అభినందించిన వారిలో నెల్లూరు నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది ఉన్నారు.

# సుందరేశ్వర స్వామి ఆలయంలో ప్రదోషకాల అభిషేకం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం, దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో ప్రతిష్ఠగావించబడిన శ్రీ మీనాక్షిసమేత శ్రీ సుందరేశ్వర స్వామి వారి దేవస్థానం నందు రెండవ కార్తీక సోమవారం సందర్భంగా శ్రీ స్వామి వారికి అభిషేకం, వివిధ రకాల పండ్లతో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు ప్రధాన అర్చకులు, వేదపండితులు, అర్చకల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. పై కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించుట జరిగింది. సాయంత్రం ప్రదోషకాల పూజ, శ్రీ సుందరేశ్వర స్వామి వారికి, నందీశ్వరునికి అభిషేకాలు వేదపండితులు, అర్చకులచే అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి అభిషేకాలను తిలకించడం జరిగి అనంతరం స్వామి వారి పంచామృతం, పులిహొర ప్రసాదముగా స్వీకరించుట జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించడం జరిగింది. అనంతరం రాత్రి 7.30 గంటలకు కుంభహారతులు జరిగినవి. పై కార్యక్రమంలో ఆలయ సహాయకమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్తిక దీపోత్సవానికి భక్తులు హాజరవ్వండి



**కావలి, మేజర్‌న్యూస్ :** కార్తిక పౌర్ణమి సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు నేడు సాయంత్రం 7గంటలకు సామూహిక కార్తీకదీపం, శిఖర హారతి జరుగుతుందని భక్తులు తెలిపారు. కావున భక్తులందరూ కార్యక్రమంలో పాల్గొని వారి దివ్య ఆశీస్సులు పొందాలని, అలాగే అనంతరం తీర్థప్రసాదాలు సేకరించాలని కూడా ఆరు కోరారు.

# అత్యంత వైభవంగా కార్తీక సోమవారం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేట లో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయం నందు రెండవ కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు బారీగా తరలి వచ్చారు. స్వామి వారికి అభిషేకాలలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఉదయం, సాయంత్రం కార్తీక దీపాలు వెలిగించి స్వామి వారిని ప్రార్థించుకున్నారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్ధ ప్రసాదములు అందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం స్వామి అమ్మవార్ల ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు అని సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

# సీఎం ద్వారా తుఫాన్ సైక్లోన్ అవార్డును అందుకున్న ఏఈ

**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల రాష్ట్రంలో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం అది తుఫానుగా మారి మొదట మద్రాస్‌లో తీరం దాటుందని వాతావరణ శాఖ తెలిపింది. మరల తను దిశ మార్చుకొని కాకినాడలో తీరం దాటుతుందని ఈ తీరం దాటే సమయంలో సుమారు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది అయితే అప్రమత్తమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడ అధికారులు అక్కడ అలర్ట్ చేసి ప్రజలకు ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని ఆదేశాలు జారీ చేశారు. అయితే కావలి పట్టణము నియోజకవర్గంలో అత్యధిక వర్షపాతం రాష్ట్రంలోనే ఎక్కువగా నమోదయింది.



అయితే కావలి రూరల్ ప్రాంతాల్లో సుమారు ఉన్న 30 చెరువులకు నీరు నిండి ఉన్నప్పటికీ ఏ చెరువు కూడా లోతట్టు ప్రాంతం కూడా ప్రమాదానికి గురికాకుండా ఇరిగేషన్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది. తను పడిన కష్టాన్ని ఉన్నత అధికారులు గుర్తించి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాంప్ ఆఫీసులో తుఫాన్ సైక్లోన్ ఫైటర్ అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్న సందర్భంగా సోమవారం కావలి జల వనరుల శాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలో ఉన్న అందరూ అధికారులు ఏఈ జంపాణి కిరణ్ కుమార్‌ని ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తుపాన్ ప్రభావంతో కావలిలో 30 చెరువులకు ఎక్కడ ఏ ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలుగా తీసుకోవడం అర్షించదగ్గ విషయమని వారు కొనియాడారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తారని వారు తెలిపారు. విపత్కర పరిస్థితిలో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు పట్ల అంకితభావంతో పనిచేశారని, దాని గుర్తించి ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పనిచేస్తున్న పదవికి వనరుల శాఖ కూడా కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కావాలి డివిజన్ పరిధిలో ఉన్న అందరూ ఉన్నత అధికారుల దగ్గర నుంచి కింద సిబ్బంది వరకు పాల్గొన్నారు.

# వైభవంగా చిలుక ద్వాదశి వేడుక



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు సోమవారం చిలుక ద్వాదశి సందర్భంగా ఉదయం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి వారికి తిరుమంజనం జరిగింది. తదుపరి సాయంత్రం శ్రీ రంగనాథ స్వామి వారికి బంగారు గరుడసేవ పేట ఉత్సవంలో భాగంగా ఉత్తరాధి మఠం (శ్రీ ఆంజినేయ స్వామి వారి దేవస్థానం) వద్దకు వేంచేసి అచ్చట శ్రీ రంగనాథ స్వామి వారికి, శ్రీ తులసి అమ్మవారికి తులసి కల్యాణం అత్యంత వైభవంగా జరిగి తదుపరి శ్రీ రంగనాథ స్వామి వారు పేట ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా 'కీ.శే. వేముగుంట రాఘవేంద్ర రావు కుమారులు' వ్యవహరించినారు. ఈ కార్యక్రమమునకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, అర్చకులు, దేవస్థాన సిబ్బంది కార్యక్రమం నందు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ చైర్మన్‌ని కలిసిన అక్బర్



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ బాషా, సోమవారం నెల్లూరుకి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌ను, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే ప్రసిద్ధి పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ ఖాజా నాయబ్ రసూల్ దర్గా చిత్రపటాన్ని అందజేశారు. అక్బర్ బాషా, మాట్లాడుతూ.. ఇటీవల జిల్లాలో జరిగిన పరిణామాలన్నీ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలిస్తున్నారని ఎంఎస్ఎం ఈ చైర్మన్ తమ్మి రెడ్డి తెలిపారు అన్నారు. జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు అని తెలిపారు.

# శ్రీనివాసుని సన్నిధిలో కార్తీక దీప కాంతులు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మాగుంట లేఔట్ లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుండి శ్రీవారి దర్శనం చేసుకున్నారు. భక్తులు భారీగా తరలివచ్చి ఉదయం నుండి కార్తీక దీపాలు వెలిగించి శ్రీవారిని స్మరించుకున్నారు. అనంతరం రాత్రి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో కార్తీక దీపాలు వెలిగించి శ్రీవారిని దర్శించి తరించారు. దేవస్థానం వారు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసి వారికి తీర్థప్రసాదాలు అందించారు.